# సాంకేతిక శిక్షణతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి



మండల కేంద్రమైన హత్నూర పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య గురువారం ఆకస్మికంగా సందర్శించారు .  ఏటిసి సెంటర్లో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు ,అన్న వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.  సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు, శిక్షణా సౌకర్యాలు , సెంటర్‌లో ఉన్న అవసరాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఏ ఏ కోర్సులలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు విద్యార్థులకు అందుతున్న అధునాతన శిక్షణ పై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.





శుక్రవారం 10 అక్టోబర్ 2025 పేజీలు : 10


# ఆర్టీఐ దరఖాస్తు లను వేగవంతంగా పరిష్కరించినందుకు జిల్లాకు దక్కిన అవార్డు

సమాచార హక్కు చట్టం సమస్యలు పరిష్కరించడం లో మెదక్ జిల్లాకు ద్వితీయ స్థానం

19 నెలల కాలంలో సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో నిబద్ధతకు ప్రతిభా పురస్కారం






# స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్

హైకోర్టు విధించిన స్టేపై భిన్న స్వరాలు... సంబరంలో రిజర్వేషన్లు అనుకూలంగా రాని ఆశావాహులు

ఎన్నికల ఖర్చుపై మదన పడుతున్న పోటీదారులు

బీసీ రిజర్వేషన్లు చెల్లుబాటులోకి వస్తాయా.. రిజర్వేషన్లలో మళ్లీ మార్పులు చేర్పులు ఉంటాయా

ఆశావాహులు కొందరు ఉసూరుమంటే.. మరికొందరు హుషారుగా..

# స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధం

ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

**జహీరాబాద్, అక్టోబర్ 09( ప్రజా జ్యోతి న్యూస్ )**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయమని శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ అన్నారు. గురువారం కోహీర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని ఆరు గ్యారెంటీ లు, 420 హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలకు వివరించాలని,బిఆర్ఎస్ పార్టీ నుండి ఎవరికైతే పోటీ చేస్తారో వారికి ప్రతి కార్యకర్త అండగా నిలిచి గెలుపు కోసం కృషి చేయాలనీ ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి జెడ్పీటీసీ ఎంపీటీసీ స్థానాలను గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్



చైర్మన్ రామకృష్ణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, పాక్స్ చైర్మన్ స్రవంతి అరవింద్ రెడ్డి, సీనియర్ నాయకులు కలిమ్, ఉద్యమకారుడు మున్సీర్ ఉద్దీన్, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ కార్యాలయంలో వినతి

రెండు రోజులుగా విధుల బహిష్కరణ

జహీరాబాద్, అక్టోబర్ 09( ప్రజా జ్యోతి న్యూస్ )మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు తక్షణమే రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రెండు రోజులుగా విధులు బహిష్కరించి గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ కార్యాలయంలో కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ నిత్యం అనేక మురికి పనులు చేస్తున్న మున్సిపల్ కార్మికులకు కూడా కనీసం నెలనెలా వేతనాలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి ఏం లాభమని, కనీసం కార్మికులకు వేతనాలు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ అయిన దసరాకు కూడా కనీసం వేతనాలు ఇవ్వలేదని, ఇప్పుడు వస్తున్న దీపావళికి కూడా వేతనాలు ఇస్తారా లేదా అని ప్రశ్నించారు. తక్షణమే వేతనాలు ఇవ్వాలని లేనిపక్షంతో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు.



రెండు రోజులుగా విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకోక పోవడం దారుణమన్నారు. మున్సిపల్ నుండి ట్రెజరీకి చెక్స్ పంపినాక నెలలు గడుస్తున్నా ప్రభుత్వం అప్రూవల్ చేయక పోవడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంజీవ్ మోహన్ పున్నెమ్మ, సిద్దమ్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఈు- తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్

**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 9**వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కృష్ణ ఎంపీడీవో శ్రీనివాస్ రైతులకు సూచించారు గురువారం మండలంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో కౌడిపల్లి, రైయిలాపూర్, వెల్మకన్న, ధర్మాసాగర్, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కృష్ణ,ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు




కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే మద్దతు ధర ఏ గ్రేట్ రకం 23 89 బి గ్రేడ్ 23 69 రూపాయలు అలాగే సన్న రకానికి ప్రభుత్వమందించే 500 అదనపు బోనస్ అందుకోవాలని అన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాలకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో దుర్గా గౌడ్, మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్, ఆర్ ఐ శ్రీహరి సిబ్బంది సుధాకర్ అనిల్ అష్ఫక్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 30 బిఆర్ఎస్ పార్టీ నేతలు.

కాంగ్రెస్ పార్టీ లో చేరిన సీనియర్ నాయకులు షాబుద్దీన్ మైబెల్లి.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు షాబుద్దీన్ మైబెల్లి ఆధ్వర్యంలో 30 మంది బిఆర్ఎస్ పార్టీ కి చెందిన కార్యకర్తలు సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మై బెల్లి మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్,ఎంపీటీసీ అభ్యర్థులను మరియు జడ్పిటిసి స్థానం ను గెలుస్తామని ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంల ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు,మాజీ ఎంపిటిసి సింహారెడ్డి, ప్రభు దాస్,కారా మోహిన్, సారా శోకత్ అలీ,నైకోటి అబ్దుల్, నైకోటి ఖాజామియా, శివ,నైకోటి మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్, మన్సన్ పల్లి గ్రామాల్లో వీధి కుక్కలు హల్చల్.

కుక్కల బాధ నుండి కాపాడాలని మొరపెట్టుకుంటున్న ప్రజలు.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండలంలో రోజురోజుకు కుక్కల బాధ పెరగడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కుక్కల వల్ల ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెలదీస్తున్నారు. పాఠశాలకు వెళ్లి చిన్న చిన్న విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లవాడు పాఠశాలకు వెళ్లి నుండి ఇంటికి తిరిగి వచ్చేవరకు ఎక్కడ కుక్కలు దాడి చేస్తాయని భయాందోళనకు గురవుతున్నారు. పిల్లలు ఇంటికి రాగానే హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకుంటున్నారు. కుక్కల బెడద నుంచి కాపాడాలని ఎన్నోసార్లు ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కుక్కల ను గ్రామాల నుంచి తొలగించకుండా కాలయాపన చేస్తున్నారని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఎక్కడైనా కుక్కల మంద కనబడితే అయ్యో బాబోయ్ కుక్కలు అంటూ పరుగులు తీస్తున్నారు. వివిధ ప్రాంతాలలో కుక్కల బారిన చిన్న చిన్న పిల్లలు బలవుతున్నారని వార్త తెలుసుకున్న ప్రజలు తమ పిల్లలకు ఎలాంటి ఉపద్రవం వచ్చి పడుతుందోనని ప్రతిరోజు ప్రజలు కుక్కల గురించే మాట్లాడుకుంటున్నారు. ఏ గ్రామంలోనైనా ఏ వీధిలోనైనా ఏ నూట ఆ నోట విన్న కుక్కల సైదాపూర్ గ్రామంలో కుక్కల దాడి నివారించాలంటూ ప్రజలు అధికారులకు విన్నవించుకుంటున్నారు. ఎప్పటికి ప్రతిరోజు కుక్కలు రోజు రోజుకు సంఖ్య పెరుగుతుందే తప్ప తగ్గడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటు ప్రజా ప్రతినిధులు గాని అటు అధికారులు గానీ కుక్కలు నివారించడంలో విఫలమవుతున్నారని ప్రజలు బహిరంగంగానే కుక్కల బెడద నుండి కాపాడలేని ప్రభుత్వం ఉన్నా ఒకటే లేక ఒకటేనని అన్ని పార్టీల ప్రజలు విమర్శిస్తున్నారు.

# ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు తేనెటీగల పెంపకంపై శిక్షణ

**జహీరాబాద్, అక్టోబర్ 09( ప్రజా జ్యోతి న్యూస్ )** తేనెటీగల పెంపకం రైతులకు వరంలాంటిదని జిల్లా ఉద్యాన వన, మరియు పట్టు పరిశ్రమల శాఖ జిల్లా అధికారి సి హెచ్ పందరి పేర్కొన్నారు. గురువారం జహీరాబాద్ లోని కే వి కే ఆవరణలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు తేనెటీగల పెంపకం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన వనశాఖ అధికారి సి హెచ్ పందరి, కేవికే సిటివో వరప్రసాద్, కే వి కె శాస్త్రవేత్తలు స్నేహలత, శైలజ, హేమలత, రమేష్ ఎఫ్ ఆర్ ఎస్ సైంటిస్ట్ నితీష్, సేరికల్చర్ అధికారి శ్రీనివాస్ హెచ్ ఈ వో విట్టల్, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేనెటీగల పెంపకం ద్వారా రైతులు అధిక ఆదాయం ఆర్జించవచ్చని రైతులను తేనెటీగల పెంపకంపై శిక్షణ ఇస్తూ ఆదిశగా తమ పంట పొల్లాలో తేనెటీగల పెంపకను చేపట్టెందుకు ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన వివరించారు. రైతులు వ్యవసాయంతో పాటుగా తేనెటీగల పెంపకం పై దృష్టి సారిస్తే, పంట దిగుబడితో పాటుగా, తేనె అమ్మకం ద్వారా ఆదనపు ఆదాయాన్ని ఆర్జించవచ్చని ఆయన సూచించారు. ఇందులో మెళుకువ లను, యాజమాన్య పద్ధతులను తెలియ జేసారు. తేనెటీగలలో 20వేల రకాలు ఉండగా, వీటిలో ఎపి స్మెల్లా ఫెరా, ఎపిశెరా రకాలు పెంపకంకు అనువైనవని ఆయన తెలిపారు. ఇవి బాక్స్ లలో ఫ్రేమ్ లు ఏర్పాటు చేసుకుని వాటిలో నివసిస్తూ, బయటకు తిరిగి తేనె సేకరించి ఇందులోని ఫ్రేమ్స్ లలో తేనె తుట్టెలు పెడతాయి. పొలాలలో తేనెటీగల పెంపకం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు శాస్త్రవేత్తలు తెలియజేస్తారని చెప్పారు. తేనెటీగల పెంపకం వల్ల ప్రకృతి సమతుల్యం ఏర్పడుతుందని, ఇటీవల కాలంలో పొలాలలో మోతాదుకు మించి వాడుతున్న రసాయ నలు, పురుగు మందులు కారణంగా పంటల ఎదుగుదలకు




దోహదపడే మిత్ర పురుగులు నశించిపోయిన ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు పంటల దిగుబడి పెరిగేందుకు తోడ్పడే పరపరాగ సంపర్కం కోసం తేనెటీగల పెంపకం పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఇందుకు గాను తమశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పథకాలు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కెవికే సి టి వో వరప్రసాద్, శాస్త్ర వేత్తలు స్నేహలత, శైలజ, హేమలత, రమేష్ లు మాట్లాడుతూ తేనెటీగల బాక్స్ ల మూలంగా తేనెటీగల పెంపకం ను చేపట్టే వారికి నిర్వహణ వ్యయం పెద్దగా లేకపోవడం, ఒకేసారి మాత్రమే తేనెటీగల పెట్టెకు 5500 రూపాయల నుండి 7000 రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం వల్ల చిన్న, సన్నకారు రైతులు వీటిని తమ పొలాల్లో ఏర్పాటు చేసుకోవచ్చని, పొలాలలో తేనెటీగల పెంపకం వల్ల పూత దశలో ఉన్న పంటకు పరపరాగా సంపర్కం జరిగి పంట దిగుబడి పెరగడం తో పాటుగా తేనె సైతం లభించి రైతులకు అదనపు ఆదాయం కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం పట్టుపురుగుల పెంపకాన్ని, మల్బరి తోటను పొలంలో వేసిన రైతు పొలాన్ని సందర్శించారు.

# ఆర్టీఐ దరఖాస్తు లను వేగవంతంగా పరిష్కరించినందుకు జిల్లాకు దక్కిన అవార్డు



సమాచార హక్కు చట్టం సమస్యలు
పరిష్కరించడం లో మెదక్ జిల్లాకు
ద్వితీయ స్థానం
19 నెలల కాలంలో సమాచార
హక్కు చట్టాన్ని సమర్థవంతంగా
అమలు చేయడంలో నిబద్ధతకు ప్రతిభా పురస్కారం

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ శర్మ చేతులమీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్ **మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 09 :** సమాచార హక్కు చట్టం వారోత్సవాలు గురువారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో... బెస్ట్ పెర్ఫార్మెన్స్ డిస్ట్రిక్ట్, బెస్ట్ పిఐఓ,బెస్ట్ డిపార్ట్మెంట్ ఇన్ డిస్పోజల్ ఆఫ్ ఆర్టిఐ కేసెస్ మొదలగు ఏడు విభాగాల్లో పురస్కారాలను ప్రధానం చేశారు. ఈ క్రమంలో...



గవర్నర్ విష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లా ద్వితీయ అవార్డును అందుకున్నారు. ఆర్టిఐ దరఖాస్తు లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ... పెండింగ్ లేకుండ వ్యవహరిస్తు న్నందుకు గాను బెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిక్ట్ గా మెదక్ జిల్లా ఎంపిక అయిన సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ అవార్డు ను తీసుకున్నారు. మెదక్ జిల్లా కి వివిధ అంశాల్లో అనేక అవార్డు లు వస్తున్నందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దిశా నిర్దేశం లో వివిధ శాఖల అధికారులు గా పని చేయడం గర్వం గా ఉందని అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఎప్పటికప్పుడు ఆర్టిఐ దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని... పౌరులు అడిగిన సమాచారాన్ని గడువు లోపల ఇస్తున్నారా లేదా అని కలెక్టర్ రివ్యూ చేసేవారని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

## ఘనంగా చిలుముల సుహాసిని రెడ్డి జన్మదిన వేడుకలు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్9** మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం కౌడిపల్లి మండల కేంద్రం లోని ఆమె నివాసంలో కౌడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అభిమానులు భారీగా తరలివచ్చి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుహాసిని రెడ్డి జన్మదినం సందర్భంగా కౌడిపల్లి ప్రముఖులు నాయకులు శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి సుహాసిని రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పెద్దలు చిలుముల చిన్నరెడ్డి . మాటూరు శాఖయ్య, చంద్రం దుర్గ గౌడ్, కౌద శ్రీనివాస్ గుప్తా, పుండరీకం గౌడ్ ,రమేష్ గౌడ్ ,గొల్ల శ్రీనివాస్ యాదవ్ ,కూర్మ లక్ష్మణ్ ,తిరుమలేష్, వెంకటేష్ గుప్త ,గుడ్డముల వెంకటేశం , మాక్బుల్ ,వీరేశ్ గౌడ్, కిశోర్ గౌడ్,జగన్, వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్..

- హైకోర్టు విధించిన స్టేపై భిన్న స్వరాలు
- సంబరంలో రిజర్వేషన్లు అనుకూలంగా రాని ఆశావాహులు
- ఎన్నికల ఖర్చుపై మదన పడుతున్న పోటీదారులు
- బీసీ రిజర్వేషన్లు చెల్లుబాటులోకి వస్తాయా
- రిజర్వేషన్లలో మళ్లీ మార్పులు చేర్పులు ఉంటాయా
- ఆశావాహులు కొందరు ఉసూరుమంటే.. మరికొందరు హుషారుగా..

**అందోలు, అక్టోబరు09, (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు బ్రేక్ పడినట్లయింది. రెండు రోజులుగా హైకోర్టులో సాగుతున్న వాదనతో పోటీదారుల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. గురువారం ప్రభుత్వ వాదనలు విన్న హైకోర్టు బీసీల రిజర్వేషన్ల పెంపు కు సంబంధించిన జిఓ 9 పై, స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే విధించిడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచడం వల్ల అవకాశం కోల్పోయిన ఆశావాహులు సంబరాలు జరుపుకుంటుంటే, ఈ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా పోటీకి సిద్ధమైన అభ్యర్థులు తమ తమ ఎన్నికల ఖర్చు పెరుగుతుందన్న కోణంలో మదన పడుతున్నారు. ఇదిలా ఉంటే మరి కొందరు బీసీ రిజర్వేషన్లు చెల్లుబాటు అవుతాయా కావా అని చర్చించుకుంటున్నారు. ఒకవేళ బీసీ రిజర్వేషన్లు చెల్లుబాటు కాకపోతే ఇప్పుడున్న రిజర్వేషన్లు తారుమారు అవుతాయని, అప్పుడైనా తమకు అవకాశం వస్తుందని, కొందరు అనుకుంటుంటే, రిజర్వేషన్లు మారుతే ఇప్పటికే పోటీకి సిద్ధమై ఖర్చు చేస్తున్న అభ్యర్థులు దిగులు పడుతున్నారు. ఏది ఏమైనా మరి కొన్ని వారాలు వేచి ఉంటే తప్ప ఈ ఉత్కంఠతకు తెరపడదు.

# ఎన్నికల నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలి

**సిహెచ్.సత్యనారాయణ రెడ్డి, జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు**

**స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలి**

**జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, వ్యయ పరిశీలకులు తో సమీక్ష.**

**సంగారెడ్డి , అక్టోబర్ 9, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికలను నిబంధనలను పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమించిన జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, (మేనేజింగ్ డైరెక్టర్ తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్) సిహెచ్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం ఆయన సంగారెడ్డి జిల్లా కు చేరుకున్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలోజిల్లా ఎన్నికల అధికారి /జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు జి రాకేష్ ( మెదక్ జిల్లా ఆడిటింగ్ ఆఫీసర్ లు, ఎన్నికల నోడల్ అధికారు లతో గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పిటిసి సభ్యుల ఎన్నికల నిర్వహణపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, అభ్యర్థుల వ్యయ పరిశీలన పర్యవేక్షణ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై ఆయన సమీక్ష జరిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అధికారులందరూ కృషి చేయాలి అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రభలోభాలకు లోను చేయకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఎఫ్ ఎస్ టి, టీం సభ్యులు అభ్యర్థుల వ్యయ పరిశీలన ప్రచార తీరుపై అభ్యర్థులు బ్యాంకుల నుండి పెద్ద మొత్తంలో డబ్బుల విత్ డ్రా పై నిఘా ఏర్పాటు చేయాలన్నారు.



ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ సమయంలో సమర్పించిన ఖాతా నుండే ఎన్నికల ఖర్చులను పెట్టాలన్నారు. రూ :పదివేల కంటే లోపు నగదు రూపంలో ఖర్చు అన్నారు 10,000 పైగా వెచ్చించే మొత్తాన్ని చెక్కుల రూపంలో మాత్రమే ఖర్చు చేయాలని నామినేషన్ సమయంలో అందజేసిన ఖాతా నుండి ఈ డబ్బు ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీటీసీ జెడ్పిటిసి గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల సిబ్బందికి ఎన్నికల పర్యవేక్షణ టీం లకు అవసరమైన అన్ని రకాల శిక్షణ కార్యక్రమాలు పూర్తిచేసినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి, డిప్యూటీ జెడ్ సి ఓ స్వప్న,డిపిఓ సాయిబాబా, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రామాచారి, డీఈవో వెంకటేశ్వర్లు, సంబంధిత నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక శిక్షణతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి

**పి. ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్.**

**-హత్నూర్ ఏ టి సి సెంటర్ ను తనిఖీ చేసిన కలెక్టర్**



**సంగారెడ్డి , అక్టోబర్ 9 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** మండల కేంద్రమైన హత్నూర పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య గురువారం ఆకస్మికంగా సందర్శించారు . ఏటిసి సెంటర్లో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు ,అన్న వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు, శిక్షణా సౌకర్యాలు , సెంటర్లో ఉన్న అవసరాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఏ ఏ కోర్సులలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు విద్యార్థులకు అందుతున్న అధునాతన శిక్షణ పై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీ లో అందిస్తున్న అధునాతన శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని శిక్షణలో మంచి నైపుణ్యం సాధించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఏటీసీ సెంటర్ లో ఉన్న మౌలిక సదుపాయాలు అవసరాల పై సమగ్రంగా సమీక్షించారు. రానున్న రోజుల్లో అడ్వాన్స్ టెక్నాలజీ రంగంలోనే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ,ఏటీసీలో శిక్షణ పొందిన వారికి భవిష్యత్తు లో మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ అన్నారు . ఈ సందర్భనలో ఏటీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలి... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమయపాలన పాటించాలి. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే నిరుపేద రోగులకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య అన్నారు. గురువారం హత్నూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వార్డులను, మెడికల్ స్టోర్ రూమ్ లో మందుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే నిరుపేద రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించడం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అనేక రకాల సౌకర్యాలను కల్పించింది అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడానికి క్షేత్రస్థాయి సిబ్బంది అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసరంగా అవసరమైన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో. తాసిల్దార్, ఎంపీడీవో ,సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ అంగన్వాడి గా నాగలిగిద్ద మండలం ఎన్నిక సేరి దామరగిద్ద గ్రామానికి చెందిన ఉత్తమ టీచర్ గా నిర్మల



**కల్హే ర్. 9. అక్టోబర్ట ప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ ప్రాజెక్టు పరిధిలో నాగలిగిద్ద మండలం సేరి దామరగిద్ద గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ నిర్మలను ఉత్తమ అంగన్వాడి టీచర్ గా ప్రశంస పత్రాన్ని సన్మానించిన ఐసిడిఎస్ పిడి లలిత కుమారి అవార్డు ఇవ్వడం జరిగింది ఈ అవార్డు రావడంతో అంగన్వాడి టీచర్ సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అధికారులు అంగన్వాడీ టీచర్ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుజాత.ఏ సి.డి.పి.ఓ.సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## శివ్వంపేట పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డిపై కేసు నమోదు....

**కొంతాన్ పల్లిలో కరీం కుంటను కబ్జా చేశాడని పిర్యాదు...**

**వెంకట్రాం రెడ్డి పై కేసు నమోదు చేసిన శివ్వంపేట పోలీసులు...**



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 09:** జిల్లా శివ్వంపేట మండలంలోని కొంతాన్ పల్లి గ్రామంలో గల కరీం కుంట శిఖం భూమిని శివ్వంపేట పీఏసీఎస్ చైర్మన్,కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన చింతల వెంకట్రాంరెడ్డి అక్రమంగా కబ్జా చేశారని గతంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు గ్రామస్థులు పిర్యాదు చేసిన విషయం తెలిసిందే.గ్రామస్థులు ఇచ్చిన పిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ కొంతాన్ పల్లి కరీం కుంటను సర్వే చేయాలనీ నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డిని,శివ్వంపేట తహసీల్దార్ కమలాద్రిచారి,ఇరిగేషన్ డీఈఈ బుచ్చిబాబును ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తహసీల్దార్ కమలాద్రి ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ డీఈఈ బుచ్చిబాబు ఆధ్వర్యంలో కరీం కుంటను సర్వే నిర్వహించి, గ్రామానికి చెందిన చింతల వెంకట్రాంరెడ్డి అక్రమంగా కుంట శిఖం భూమిని కబ్జా చేశారని జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు అందజేశారు.ఆక్రమణలపై వెంకట్రాంరెడ్డికి పలుమార్లు నీటిపారుదల శాఖ అధికారులు నోటీసులు సైతం అందజేశారు. గురువారం ఇరిగేషన్ డీఈ బుచ్చిబాబు పిర్యాదు మేరకు శివ్వంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ విమర్శలు

**-జోగిపేటలో 250 కోట్ల అభివృద్ధి పనులు**

**-మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు**



**అందోలు, అక్టోబర్ 09, (ప్రజా జ్యోతి):** జోగిపేట మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేస్తుందని అందోలు జోగిపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఆకుల చిట్టిబాబు అన్నారు. గురువారం వాసవీనగర్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ రెండేళ్ల కాలంలోనే జోగిపేట మున్సిపాలిటీలో రూ.250 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రూ.80 కోట్లతో నిర్మిస్తున్న అజ్జమర్రి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని, మల్లన్న గంజి నుంచి అజ్జమర్రి శివారు వరకు మట్టి రోడ్డు నిర్మాణం పూర్తయ్యిందని, మంజీరలో నీరు తగ్గగానే బ్రిడ్జి నిర్మాణం ప్రారంభమవుతుందని, ఈ విషయమై మంగళవారం ఆర్అండ్‌బీ సీఈ కూడా పరిశీలించారన్నారు. జోగిపేట పట్టణం కళ కోల్పోవడానికి ప్రధాన కారకులు బీఆర్ఎస్ నాయకులేనని ఆరోపించారు. సంగుపేట వద్ద నుంచి బైపాస్ నిర్మిస్తున్నా ఆ పార్టీ ఎమ్మెల్యేలు పట్టించుకోలేదని దీనివల్ల పట్టణంలో వ్యాపారం పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. అందోలు వద్ద రూ.43 కోట్లతో నర్సింగ్ కళాశాల, రూ.60 కోట్లతో 150 పడకల ప్రభుత్వాసుపత్రిని మంజూరు చేసి, 60 శాతం పనులు కూడా పూర్తయ్యాయన్నారు. రూ.6 కోట్లతో మున్సిపాలిటీ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. రూ.20 కోట్లతో డివైడర్ పనులు కొనసాగుతున్నాయన్నారు. బీఆర్ఎస్ మేకపోతు గాంభీర్యాలకు భయపడేది లేదని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నా మాజీ జడ్పీ చైర్ పర్సన్ భర్త జైపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పి.నారాయణలు వారి స్వగ్రామాలకు కనీసం రోడ్లు కూడా వేసుకోలేదని ఆయన ఆరోపించారు. సీడీఆర్ ఫౌండేషన్ చైర్మన్ త్రిష రాజనర్సింహ జడ్పీ చైర్‌పర్సన్ కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో అత్మకమిటీ డైరెక్టర్‌లు చిట్యాల మధు, తుడుం యాదయ్య, ఖాలీద్, నాయకులు చోటుఖాన్, రాజు, హాజీ, అడ్డు, నజీర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

**స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**జగిత్యాల :** స్థానిక సంస్థల ఎన్నికలకు గురువారం నుండి జగిత్యాల జిల్లాలో నామినేషన్ జిల్లా ప్రక్రియ ప్రారంభం కాగా మొదటి విడతగా 10 జెడ్పిటిసి, 108 ఎంపీటీసీ స్థానాలకు ఎలక్షన్లు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని 10 జడ్పిటిసి స్థానాలకు, 108 ఎంపిటిసి స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ గురువారం కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న తీరును కోరుట్ల, మెట్పల్లి,ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ తో మాట్లాడుతూ జిల్లాలో 10 జడ్పిటిసి, 108 ఎంపీటీసీ స్థానాలకు మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు గురువారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. చివరి రోజు ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. చివరి వరకు వేచి చూడకుండా ముందుగానే నామినేషన్లు వేసుకోవాలని అభ్యర్థులను కోరారు.చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్త వహించాలన్నారు.ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని అభ్యర్థులకు ఏమైనా సలహాలు, సందేహాలు ఉంటే అక్కడ సంప్రదించాలని సూచించారు. అక్టోబర్ 9వ తేదీ నుండి 11వ తేది వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, మొదటి విడత ఎన్నికలు అక్టోబర్ 23వ తేది న పోలింగ్, నవంబర్ 11 న కౌంటింగ్ ఉంటుందని తెలిపారు.ఈ పరిశీలనలో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజా గౌడ్, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవో లు జీవాకర్ రెడ్డి,శ్రీనివాస్, ఎంపీడీఓ లు ఎమ్మార్వో లు సంబంధిత అధికారులు ఉన్నారు..

## వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలి

**సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

**జగిత్యాల :** వృద్ధుల సంరక్షణ, సంక్షేమము, హక్కుల పరిరక్షణ కోసం వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. గురువారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో విలేఖరు లతో ఆయన మాట్లాడారు. నిరాధరణ కు గురవుతున్న వృద్ధుల హక్కుల పరిరక్షణ, పునరావసం, భద్రతకు, స మాజ హితానికి వారి నైపుణ్యాల ను ఉపయోగించుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు వృద్ధుల కమిషన్ ఏర్పాటు చేస్తేనే వృద్ధులకు న్యాయం జరుగుతుందన్నారు. కేరళ రాష్టం లో అక్కడి ముఖ్యమంత్రి పినరయి విజయన్ వృద్ధుల కమిషన్ ఏర్పాటు కు నిర్ణయం తీసుకోవడం పట్ల తమ అసోసియేషన్ తరపున హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి విశ్వనాతం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, మానాల కిషన్, దిండిగాల విఠల్, కే. గంగాధర్, దుబ్బేశం, చంద్రమౌళి,కరుణ పాల్గొన్నారు.

## దాదాపుగా దీపక్ రెడ్డి పేరు ఖరారు ?

**హైదరాబాద్ :** తెలంగాణలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై అన్ని పార్టీలు గట్టిగా ఫోకస్ పెట్టాయి. అందుకు తగ్గట్టుగానే పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ముందే అభ్యర్థిని ప్రకటించిన బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకెళ్తోంది. ఈ ఎన్నికల వ్యూహం కోసం ప్రత్యేకంగా వార్ రూంనుర్పాటు చేసింది. దీని కేంద్రంగానే ప్రచారాన్ని మరింత పరుగులు పెట్టించనున్నారు.కాంగ్రెస్ కూడా బుధవారం రాత్రి తన అభ్యర్థిని ఫైనల్ చేసింది. గతంలో పోటీ చేసి ఓడిపోయిన నవీన్ యాదవ్‌ను బరిలోకి దింపుతున్నట్టు వెల్లడించింది. లోకల్‌గా పట్టున్న ఆయనైతే సీటు గెలవడం సులభం అవుతుందని ఎంత మంది పోటీలో ఉన్నా నవీన్ యాదవ్‌వైపు ముఖ్యమంత్రి, మిగతా పార్టీ నాయకులు నిలబడ్డారు. బీసీ నినాదంతో వెళ్తున్న కాంగ్రెస్ దీన్ని అస్త్రంగా మలుచుకోనుంది. ఇప్పుడు బీజేపీలో అభ్యర్థి ఎవరనే ఆసక్తి నెలకొంది. రేపటికల్లా అభ్యర్థిని ఫైనల్ చేయనున్నట్టు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. బీజేపీ తెలంగాణ పార్టీ పగ్గాలు అందుకున్న రాంచంద్రర్‌రావు ఎదుర్కంటున్న తొలి ఎన్నిక ఇదే కావడంతో, ఆయన వ్యూహాలు ఎలా ఉంటాయి, అభ్యర్థి ఎంపికలో ఏం చేస్తారనే చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థి ఎంపికకు ప్రత్యేక కమిటీ వేశారు. ధర్మారావు, పోతుగంటి రాములు, అంజనేయలు చాలా మంది పేర్లు పరిశీలించారు.

## శ్రీగురుపీఠంలో సాయిబాబాకు దత్తాత్రేయ స్వామికి అభిషేక అర్చనలు..

శ్రీషిరిడి సాయిబాబా హారతి...

భక్తులకు జిన్నారం జి.శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు అన్నదానం...



**శివ్వంపేట ప్రజా జ్యోతి అక్టోబర్ 09:** జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న గూడూరు శ్రీగురుపీఠంలో గురువారం రోజు గూడూరు శ్రీ గురు పీఠంలో సాయిబాబాకు షిరిడి సాయిబాబా అభిషేకం,విష్ణు సహస్రనామంతో అభిషేకం, అష్టోత్తర అర్చనలను శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు శక్తి తివారి, ఆశిష్ తివారి ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగినది. షోడోపచార పూజా ప్రారంభంలో ట్రస్ట్ మెంబర్లతో సహా దాతల పేర్లపైన గోత్ర నామాలతో సంకల్పం చేసి, పూజలు నిర్వహించడం జరిగినది. శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయతీ గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో కూడా ట్రస్ట్ సభ్యులు, దాతల పేర్లపైన తమ తమ గోత్రనామాలను సంకల్పం చేసి షోడోపచార పూజలు ఆచరించి, కన్నుల పండగగా హారతి సమర్పించడం జరిగినది.ఈసందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు జిన్నారం పెద్ద గోని జి.శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు శ్రీషిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం 6 గంటలకు దూప్ హారతి రాత్రి 8 గంటల 30 నిమిషాలకు తేజ్ హారతి నిర్వహించడం జరుగుతుందని, భక్తులందరూ స్వామివారి కరుణాకటాక్షలను అందుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అనంతరం భక్తులకు ట్రస్ట్ తరుపున గూడూరు శ్రీ గురు పీఠం ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోనిజి. శివకుమార్ గౌడ్. రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, కల్లూరి వెంకటేష్, ట్రస్టు సభ్యులు రాజ్యం బిక్షపతి యాదవ్, కొడకంచి సుదర్శన్ గౌడ్. బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్. స్వామివారి సేవకులు బల్కంపేట భాస్కర్, కొంతాన్ పల్లి కే. సత్యనారాయణ గౌడ్, బల్కంపేట భాస్కర్. కావేటి యాదగిరి. గొల్ల అంజయ్య. భక్తులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలు మొదటి విడత

**12 జెడ్పీటీసీ, 129 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు**

**సంగారెడ్డి , అక్టోబర్ 9, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** మండలాలు: జహీరాబాద్, మొగుడంపల్లి, న్యాల్కల్, కోహీర్, ఝరాసంగం, మనూర్, నాగలిగిద్ద, కల్హేర్, సిర్గాపూర్, నారాయణఖేడ్, నిజాంపేట్, కంగ్టి నోటిఫికేషన్ విడుదల: ఈరోజు ఉదయం 10:30కు నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9 నుంచి 11 వరకు పరిశీలన: అక్టోబర్ 12 ఉపసంహరణ గడువు: అక్టోబర్ 15 పోలింగ్: అక్టోబర్ 23 ఫలితాలు: నవంబర్ 11న వెలువడే అవకాశం జిల్లా యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా సిద్ధం.